17 వ వసంతం
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,10 మే 2024


# వైసిపి నుండి పలు కుటుంబాలు టిడిపిలో చేరిక



**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** రాజుపోతేపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లూరి వెంకట చలపతి రావు ఆధ్వర్యంలో నల్లూరి వెంకటేశ్వరరావుతో పాటు 50 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో గురువారం చేరారు. టిడిపి పోలవరం నియోజకవర్గంఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు వారికి పార్టీ కండవ కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అన్నారు. పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చంద్రబాబుతోనే జరుగుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థి చిర్రి బాల రాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు,టిడిపి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడు రామకృష్ణారావు గౌడ్,బొంతు సత్యనారాయణ, పిన్నమనేని మురళి,వెలిది నాగబాబు,గుమ్మళ్ళ బాలరాజు, గుండు శ్రీనివాసరావు, బివి శ్రీనివాస రావు, బండి శ్రీనివాస రావు,చిలకా బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిమ్మల హ్యాట్రిక్ కొడతారా?

**- తొలిసారి ఎన్నికల బరిలో దిగిన వైసీపీ నేత 'గుడాల' పరిస్థితి ఏమిటి?**





**ఏలూరు,సూర్యబ్యూరో :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనిపాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గంలో రసవత్తర పోరు జరుగుతుంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నుండి 2014,2019లో రెండుసార్లు విజయం సాధించిన డాక్టర్ నిమ్మల రామానాయుడుమూడోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయన హ్యాట్రిక్ కొడతారా? అదేవిధంగా పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిగా రాజకీయ రంగంలోకి తొలిసారిగా దిగిన శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన గుడాల శ్రీహరి గోపాలరావు పరిస్థితి ఏమిటి? అనే అంశం ఆసక్తికరంగా మారింది. ఆయన తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నిమ్మల రామానాయుడు టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా, నియోజకవర్గంలో పిలిస్తే పలికే నాయకునిగా చిరపరిచితులు. అసెంబ్లీలోను, ఆరుబయట తెలుగుదేశం పార్టీ చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారనే పేరుంది. అదేవిధంగా పాలకొల్లులో కరోనా కష్ట సమయంలో ప్రజలను ఆదుకున్నారని,టిట్కో గృహాల లబ్ధిదారుల పక్షాన నిలబడి వారికి నైతిక మద్దతు ఇస్తూ అనేకసార్లుఅక్కడకి సందర్శిస్తూ సమస్యలు తెలుసుకుంటు న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే టిడ్కోఅసంపూర్తి గృహాల నిర్మాణాలు పూర్తిచేసి, మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇస్తున్నారు. వరదల సమయాల్లోను, అకాల వర్షం వచ్చి రైతులు కష్ట కాలంలో ఉన్న వేళ ఆయన వారి పక్షాన నిలబడి డాక్టర్ నిమ్మల సేవలు అందించారు. పాలకొల్లు పట్టణంలో సమస్యలు, ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితి, తదితర అంశాలపై అధికారులను నిలదీశారు. ఈ విధంగా ఎమ్మెల్యే రామా నాయుడు అసెంబ్లీ లోను, పాలకొల్లు లోను ప్రతిపక్ష నేత పాత్ర పోషించారు. దీనికి తోడు జన సేన, బిజెపి ఓటమి ఓట్లు కూడా సాధించి మూడోసారి కూడా విజయం సాధిస్తానని నిమ్మల రామానాయుడు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇక అధికార వైసిపి అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో కలిసి ఎన్నికలప్రచారంలోనిమగ్నం అయ్యారు. సీఎం జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే కొలమానంగా ఆయన గడపగడపకు తిరిగారు. బీసీల ఓట్లు అత్యధికంగాలభిస్తేనే ఆయనకుప్రయోజనం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. మొత్తం మీద ఈనెల13నజరిగే ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో తెలియనుంది.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు

# సర్వం సిద్ధం

- దివ్యాంగులకు సౌకర్యార్థం 1100 వీల్ చైర్లు
- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్




**ఏలూరు,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ప్రజలు తమ ఓటుహక్కును వినియోగంచుకునేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఎన్నికల నేపద్యంలో ఎన్నికల నిర్వహణకు 72 గంటలముందు చేయవల్సిన ఏర్పాట్లు, బంధోబస్తు విస్తరణ, ప్రణాళిక అమలు, అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్పీలతో గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక కలెక్టరేట్ వి.సి.హాలు నుంచి జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీప్రశాంతి,జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణి హాజరయ్యారు. ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద హెల్త్ క్యాంపు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, 108 వాహనం, తదితర ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి మాట్లాడుతూ ఎన్నికల నేపద్యంలో జిల్లాలో శాంతి భద్రతల నిర్వహణకు పటిష్ట రక్షణ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలవద్ద అదనపు కేంద్ర బలగాలతో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. అదే విధంగా అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇప్పటికే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారన్నారు.

## అనాథ వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లావణ్య



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య జన్మదినం పురస్కరించుకుని గురువారం స్థానిక మాదేపల్లి రోడ్డులో నిర్వహించబడుతున్న వృద్ధుల ఆశ్రమంలోజరుపుకున్నారు. నిరాడంబరంగాజరిగిన ఈ కార్యక్రమ ంలో అవ్వా తాతలకు అనాథ వృద్ధులకు నిత్యావసర వస్తువులైన టువంటి బియ్యం, వంట నూనె, పలు పప్పు దినుసులు, చింతపండు, స్నానపు సబ్బులు, బట్టల సబ్బులూ, షాంపూలు, పలు రకాల తిను బండారాలు వగైరాలు కావూరి లావణ్య చేతుల మీదుగా అందించడం జరిగింది.

## 8వ వార్డులో ఉమ్మడి అభ్యర్థుల బ్యాలెట్పై ప్రచారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎనిమిదవ వార్డు 18 బూత్ నెంబర్ లో ఇంటింటికి తిరిగి వాటర్ నమోనా బ్యాలెట్ ను ఏ విధంగా ఓటు వేయాలో వివరిస్తు తెలుగుదేశం పార్టీపట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు ఆధ్వర్యంలోప్రచారం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో మల్లాడి శ్రీనివాస్,కాపాడు నరేష్,మల్లాడి బాలు,కొప్పాడి అనంత,కొల్లాటి బాలగంగాధర్ తిలక్,మల్లాడి ప్రకాష్, కూసుమంచి ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు వాహనాల తనిఖీ



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాఎస్పీ డి. మేరీ ప్రశాంతి,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు ఆదేశా పై రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నాటుసారా, గంజాయి, మద్యము అక్రమ రవాణా జరగకుండా నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులను నిర్వహించారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు జంగారెడ్డిగూడెం పోలవరం చింతలపూడి కైకలూరు నూజివీడు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు విస్తృత దాడులు నిర్వహిస్తున్నారు. గురువారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ పరిధి ఏలూరు, జంగారెడ్డిగూడెం పోలవరం చింతలపూడి కైకలూరు నూజివీడు పోలీస్ స్టేషన్ పరిధిలోవిస్తృత తనిఖీలు నిర్వహించారు.7 ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ను నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 11 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు 2 మోటార్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు 14 కేసులను నమోదు పరిచినారు. నాటు సారా 5 కేసులు 60 లీటర్ల 1 కేసులలో 2000 బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని దానిని ధ్వంసం చేసినారు. డ్యూటీ పెయిడ్ 8 కేసులు 84.75 లీటర్ల స్వాధీనం చేసుకున్నట్టు, సదరు కేసులలో 14 లలో 13 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** ఎన్నికలకు మరో 72 గంటలు సమయం ఉన్నందున ఎన్నిక ప్రవర్తనా నియమావళి విరుద్ధంగా ఏటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లాలో రిటర్నింగు అధికార్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ రిటర్నింగు అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, యంపిడివోలకు గుగూల్ మీట్ ద్వారా పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలు 24 గంటలు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. గ్రామాలలో నగదు, మద్యం, విలువైన బహుమతులు పంపిణీలు జరిగే అవకాశాలు ఉన్నందున తాహసిల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్లు, వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలను అప్రమత్తం చేసి పంపిణీ జరగకుండా పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎలక్షన్ సూపరెంటెంటు సి.హెచ్. దుర్గా ప్రసాదు, కమాండ్ కంట్రోల్ రూమ్ అధికార్లు జెడ్.వెంకటేశ్వర రావు,యం. మోహన రావు, యు.మంగపతిరావు, ఆర్. విక్టర్,కె. జాషువా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ మమ్మరం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశాలపై రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన చెక్ పోస్టుల ద్వారా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలన జరుపుతున్నారు. గంజాయి నాటు సారా మధ్యము నగదు అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైనటు వంటి తనిఖీ విధానాన్ని అవలంబిస్తూ ఎటువంటి అక్రమ రవాణా లు జరగకుండా చెక్పోస్టుల ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్న ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం గడిచిన 24 గంటలలో అనగా తేదీ 08.05.2024 సాయంత్రం 7.00 గం. నుండి ఈరోజు తేదీ 09.05.2024 సాయంత్రం 7.00 గం. ఇప్పటివరకు ఏలూరు జిల్లాలో స్వాధీనం చేసుకున్న 26.3 లీటర్ల మధ్యం, దాని విలువ 16100 రూ.లు స్వాధీనము చేసిన నగదు 4లక్షలు రూ.లు.ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు జిల్లాలో అంతర రాష్ట్ర, అంతర జిల్లాల 8 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు, సదరు చెక్ పోస్ట్ ల వద్ద 24/7 నేషనల్ హైవే హైవే ఇతర మార్గాలలో ప్రయాణించే వాహనాలను తనిఖీ చేయడం జరుగుతున్నది అని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు రాజీకియ పార్టీ నేతలు సోషల్ మీడియా వాడుకముపై పలు సూచనలు, సలహాలు ఇచ్చిన ఏలూరు జిల్లా ఎస్పీ.ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలను ట్రోలింగ్ లను తీవ్రంగా పరిగణిస్తామన్నారు.సోషల్ మీడియా ఫ్లాట్ పామ్స్పై ప్రత్యేక నిఘా ఉంటుంది అని,లిసార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆన్ లైన్ వేధింపులు, సోషల్ మీడియా ట్రోలింగ్ లు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తల ప్రచారాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ గ్రూపుల్లో పెట్టే ప్రతి పోస్టింగ్పై నిఘా వర్గాలు పరిశీలిన ఉంది అనివివరించారు.కుల,మత వర్గాల మధ్య విభేదాలకు, విద్వేషాలకు దారి తీసే పోస్టులు పెట్టడం. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం. తప్పుడు, తెలియని సమాచారాన్ని వ్యాప్తి చేసి ప్రజా శాంతికి భంగం కలిగించిన ఎడల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి హెచ్చరించారు.

# తట్ట మట్టి పోసారా? ఒక బొచ్చ కాంక్రీట్ వేసారా?

**- పోలవరం,చింతలపూడిని గాలికి వదిలేసిన ప్రభుత్వం**

**- మాజీ మంత్రి దేవినేని ఫైర్**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి నిర్వాసితులకు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చాడు అ మాట ఏమైందని ప్రశ్నించారు. మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు. బుట్టాయిగూడెం లోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గత తెలుగుదేశం పార్టీ 5 సంవత్సరాలలో ఎంత జరిగింది జగన్ పాలనలో ఈ 5 సంవత్సరాల్లో ఎంతవరకు జరిగిందనేది అందరికీ తెలిసిందేనన్నారు.13 లక్షల కోట్లతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారని ఆయన గుర్తు చేశారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం జరగాలని వారికి కట్టిన ఇళ్లల్లో మౌలిక వసతులు కల్పించాలని వారికి చెల్లించవలసిన నగదు వారి అకౌంట్లో వేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించి ఏమి చేయాలో ఏమి చేద్దమనేది చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ని తెలియజేస్తారని ఆయన పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కేసరపల్లి బ్రిడ్జి వరకు నీళ్ళు అందుతాయని జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, నూజివీడు, ఏలూరు, దెందులూరు, చింతలపూడి, గోపాలపురం ద్వారక తిరుమల వరకు 5 లక్షల ఎకరాలకు డైరెక్ట్గా ఇన్ డైరెక్ట్గా అన్ని చెరువులకు గోదావరి నీళ్లుఅందుతాయని తెలియజేశారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక తట్ట మట్టి పోసారా ఒక బొచ్చ కాంక్రీట్ పోసారా అని ప్రశ్నించారు దేవినేని ఉమా. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్, కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన పార్టీ నాయకులు కరాటం సాయిబాబు, జనసేన నియోజకవర్గం అబ్జర్వర్ గౌరి,టిడిపి మండల అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పరిమి రాంబాబు,యంట్ర ప్రగడ శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు సుభాష్ చంద్రబోస్, మనెల్లి బాలు తదితరులు ఉన్నారు.

## 12,13 తేదీల్లో పత్రికా ప్రకటనలపై ముందస్తు అనుమతి తీసుకోవాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 12,13 తేదీల్లో పోలింగ్ రోజు,ముందురోజు పత్రికల్లో వేసే ప్రకటనలకు పోటీచేసే అభ్యర్థులు 2రోజులు ముందుగా యం.సి. యం.సి. అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.పత్రికల యాజమాన్యాలు యం.సి. యం.సి. ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికల్లో రాజకీయ పార్టీల,అభ్యర్ధుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు. పోటీచేసే అభ్యర్థి,పార్టీతరపున వేరొక సంస్థ లేదావేరే వ్యక్తి ఇచ్చే వాటికి ఇది వర్తింస్తుందని తెలిపారు.

## ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద రూ.70 వేలు స్వాధీనం



**కామవరపు కోట,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కారు నుంచి 70 వేల రూపాయలు స్వాధీన పరుచుకున్నట్లు చెక్పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్ తెలిపారు. ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకువెళ్తున్నందున సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్కు అప్పగించడమైనది.

వాహనాల తనిఖీలలో పోలీసు సిబ్బంది కే రమేష్,కే రామకృష్ణ,సూర్యరావు,షేక్ నాగూర్,ఎం నాగార్జున,వీడియో గ్రాఫర్లు వీరమల్ల మధు, సౌజన్ సాయి పాల్గొన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న ఐఏఎస్ అధికారులు ప్రదీప్ కుమార్, రాహుల్ దినకర్



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ప్రభుత్వ ఐఏఎస్ అధికారులు ప్రదీప్ కుమార్ రాహుల్ దినకర్ గురువారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా వారు స్వామివార్లును, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండవంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందించారు. దేవాలయ సూపరెంటెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, ఆయనకు స్వామివారి జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో వేదాంతం గిరిజారాణి, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని కలిసిన ట్రైనీ ఐపిఎస్‌లు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇండియన్ పోలీస్ శిక్షణ పొందుతున్న 9 మంది ట్రైనీ ఐపిఎస్ అదికారులు గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేది సమీపిస్తున్న సందర్భంలో రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం ఉత్తర్వుల మేరకు జాతీయ పోలీస్ అకాడమీ నందు శిక్షణలో ఉన్న ట్రైనీ ఐపిఎస్ అధికారులు ఎన్నికల విధులు జిల్లాలో నిర్వహించేందుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఈ ఎన్నికల నిర్వహణలో క్షేత్రస్థాయిలో నేర్చుకొనే అనేక అంశాలు భవిష్యత్ ఉద్యోగ నిర్వహణలో తోడ్పడగలవని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఉత్తరాంధ్రా, కోస్తాంధ్రా, రాయలసీమ, ప్రాంతాలకు సంబంధించి పలు అంశాలను వారికి వివరించారు.ఎఫ్ఎస్‌టి,ఎస్ ఎస్‌టి టీమ్ ల పనితీరు, ఎన్నికల ప్రచారానికి అనుమతుల పనితీరును పర్యవేక్షించడం, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను వారికి వివరించారు.

# 11 తేదీ రాత్రి 7 నుండి 13వ తేది రాత్రి 7 వరకు డ్రై డే

## - మద్యం దుకాణాలు,బార్ లు మూసివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలు- 2024 పోలింగ్ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారి ఉత్తర్వులు మేరకు ది. 11.05.2024 సమయం రాత్రి 07.00 నుండి ది.13.05.2024 సమయం రాత్రి 07.00 వరకు డ్రై డే ప్రకటించిన కారణంగా,జిల్లా లోని (152) మద్యం దుకాణాలు,(16) బార్లు, (02) టూరిజం బార్లు, (251) కల్లు దుకాణాలు, (02) డిస్టలరీస్ (01) ఎ.పి.ఎస్.బి.సి.ఎల్. మద్యం డిపోలకు ది 11.05.2024 సమయము రాత్రి 07.00 సీళ్లు వేయబడి ది.13.05.2024 సమయం రాత్రి 07.00 వరకు మూసివేయడం జరుగుతుందని జిల్లా మద్యనిషేధ, అబ్కారీ అధికారి డా.ఆర్.యస్.కుమారీశ్వరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

## - పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి

**పెదపాడు,మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పెదపాడు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు,ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్,వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నైట్ బీట్ లను తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్ల పరిధులు, భౌగోళిక స్థితిగతులు,క్రిటికల్ పోలింగు స్టేషన్లు, తాజా పరిస్థితులు,తదితర వివరాలను తెలుసుకున్న ఎస్పీ. పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వర్తించాలి.గ్రామాలకు వచ్చి,పోయే అనుమానిత,కొత్త వ్యక్తుల సమాచారం సేకరించాలి. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంసిసి రూల్స్ ను అనుసరించి సదరు చెక్ పోస్ట్ ల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీ చేయడం జరుగుతున్నది. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ



వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి. ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి, (లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. అదే విధంగా రౌడీ షీటర్ల కదలికలు,కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,నేరాల అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఆదేశించారు. జిల్లా ఎస్పీతో ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు,పెదపాడు ఎస్ఐ శుభ శేఖర్ పాల్గొన్నారు.

# అంచెలంచెలుగా సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల అభివృద్ధి

## - కాలేజ్ డే వేడుకల్లో బిషప్ జయరావు పొలిమేర

**పెదవేగి,మేజర్ న్యూస్:** దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ దంత కళాశాలలో గురువారం కాలేజ్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఖమ్మం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ ప్రకాష్ సగిలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏలూరు పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావు పొలిమేర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిషప్ జయరావు పొలిమేర మాట్లాడుతూ కళాశాల 2002లో ప్రారంభమైనప్పటి నుంచి అంచెలంచెలుగా కళాశాల అభివృద్ధి చెందుతూ వచ్చిందని దీనికి కారణం అయిన కరస్పాండెంట్, ప్రిన్సిపల్,అధ్యాపకులు,కళాశాల సిబ్బందిని అభినందించారు. 2023 -24 విద్యాసంస్థలముగాను నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి, గత మూడు సంవత్సరాలుగా కళాశాలలో ప్రతి తరగతిలో ప్రతి సబ్జెక్టులో యూనివర్సిటీ టాపర్లకు కళాశాలలో సబ్జెక్ట్ పేపర్లకు బహుమతులు అందజేశారు. తొలుత కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ ఫాదర్ జి మోషేస్ అతిథులకు ఆహ్వానం పలికారు. కళాశాల ప్రిన్సిపల్



ఎస్ స్లీవరాజు 2023- 24 విద్యా సంవత్సరమునకు గాను కళాశాలలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఏలూరు పీఠం వికార్ జనరల్ ఫాదర్ పి.బాల, కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ఫాదర్ జాకోబ్,ట్రస్ట్ మెంబర్స్ ఫాదర్ మైకేల్,ఫాదర్ ఇమ్మానియేల్,ఫాదర్ బి రాజు,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అనురాధ డాక్టర్ అరుణ్,వివిధ కళాశాల అధ్యాపకులు ఏలూరుపేట లోని పలువురు ఫాదర్లు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

# నేడు చంద్రబాబు ఏలూరు రాక



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుసార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారంఏలూరులో పర్యటించనున్నారు. ఉదయం 11:00 గంటలకు 12 పంపులు సెంటర్ వద్ద బహిరంగ సభకు విచ్చేయుచున్నారు. . తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు క్లస్టర్ డివిజన్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల సభ్యులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఏలూరు ఉమ్మడి పార్టీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య ( చంటి) ఒక ప్రకటనలో కోరారు.

# తనయుడు విజయం కోసం తల్లి ప్రచారం

## -స్వగ్రామంలో ఇంటింటా ప్రచారం
## -విశేషంగా ఆదరిస్తున్న ప్రజలు

**అనపర్తి, మేజర్ న్యూస్ :** పిల్లల విజయం కోసం తల్లి ఆరాట పడటం మానవ సహజం.. అదే కోవలో రాజకీయ రంగంలో తన కొడుకు విజయం కోసం మలి సంధ్య వయసు లోను ఒక తల్లి ప్రచారం చేయడంతో ప్రజలు ఆమె యాత్రకు బ్రహ్మారధం పడుతున్నారు. అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం కోసం ఆయన తల్లి నల్లమిల్లి సత్యవతి వారి స్వగ్రామమైన రామవరంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద వయసు అయి ఉండి ఇంటింటికి తిరగలేని పరిస్థితుల్లో కూడా రిక్షా పై కూర్చుని, స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి చిత్రపటాన్ని వెంటపెట్టుకుని తన కుమారుడు రామకృష్ణారెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతటి పెద్ద వయస్సులో కూడా తనేడు విజయం కోసం తల్లి చేస్తున్న ప్రచారానికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. అడగడుగునా ఆమెకు ప్రజలు అండగా నిలిచి ఆదరిస్తున్నారు. రాజమండ్రి పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి అసెంబ్లీ అభ్యర్థిగా నా కుమారుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇద్దరకు కమలం గుర్తుపై ఓటు వేసి విజయనందించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ఓటేస్తే ల్యాండ్ టైటిలింగ్ రద్దు

## -న్యాయవాది నగేష్

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చెయ్యాలని గత వంద రోజులుగా న్యాయవాదులు ప్రశ్నిస్తున్న ఏ రాజకీయ పక్షాలు స్పందించలేదని, టిడిపి జనసేన బిజెపి కూటమి ముందుకు వచ్చి తామ అధికారం చేపట్టిన వెంటనే ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని చెప్పడం జరిగిందని అందుకు కూటమి పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి పవన్ కళ్యాణ్ కు మద్దతుగా ఓటు వేయాలని ర్యాలీ నిర్వహిస్తున్నామని న్యాయవాది నగేష్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం కోర్టు నుండి న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గెలిపించాలని, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాద నగేష్ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి నీతి ఆయోగ్, సెంట్రల్ గవర్నమెంట్ చట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం తెమ్మని చెప్పిందని వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని అన్నారు. ఆ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కవర్ పేజీని వాడుకుని జగన్ లోపల పేజీలన్నీ తమకు నచ్చిన విధంగా రాసుకుని ప్రజలకు అన్యాయం చేస్తోందని ఈ సందర్భంగా నగేష్ అన్నారు. వివిధ నియోజకవర్గాల న్యాయవాదులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**గోపాలపురం, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతోందని ఆ పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మార్టిన్ లూథర్ అన్నారు. గోపాలపురం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ప్రజలకు కరపత్రాలు ఇస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమం అభివృద్ధి గురించి ఓటర్లకు తెలియజేశారు.

# 11న ఓటుహక్కుపై మహిళలకు ముగ్గుల పోటీలు

## - ప్రధమ బహుమతి రూ.20వేలు,ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.15 వేలు, రూ.10 వేలు

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగం అనే అంశంపై మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. గురువారం జిల్లా అధికారుల బృందం ఏలూరు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కళాశాలలో స్థల పరిశీలన చేసి ఓటుహక్కు వినియోగంపై మహిళలకు ముగ్గుల పోటీలపై ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారి ఆదేశాలతో మే,11 వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటల నుండి 11 గంటల వరకు సెయింట్ థెరిసా మహిళా డిగ్రీ కాలేజీలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే మహిళలు ముందుగా 9849903321 ఫోన్ నంబరుకు కాల్ చేసి పేరు, వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. పోటీలో గెలిచిన



వారికి ప్రధమ బహుమతిగా రూ. 20 వేలు, ద్వితీయ,తృతీయ బహుమతులుగా రూ.15 వేలు,రూ.10 వేలు చొప్పున నగదు ప్రోత్సాహం జిల్లా కలెక్టర్ అందజేయడం జరుగుతుందని అన్నారు. పోటీల్లో పాల్గొను వారు రంగులు, సామాగ్రి వగైరా వారే సమకూర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పిడి డా.ఆర్.విజయ్ రాజు,ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి,జిల్లా ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే బంగారు బాట : రిజర్వుడు సి.ఐ కె.వెంకట్రావు

**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయం నందు ఇంటర్-2024 ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని కుమారి దేవ బర్కిన ప్రతిభను గురువారం సన్మానించిన హెచ్.డి.ఎఫ్.సి లైఫ్ ఇన్సూరెన్స్ స్మార్ట్ స్టూడెంటు అవార్డును భీమవరం రిజర్వడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంతి ఆధ్యాపకులు నడింపల్లి వెంకట సుబ్బరాజు కుమారి దేవ బర్కిన ను దుశ్శాలువతో సన్మానించి,మెమెంటోను అందజేయగా,విశ్రాంతి ప్రధానోపాధ్యాయు పొట్టి బాబ్జి రూ.2000 నగదు పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని తద్వారా దేనినైనా సాధించ వచ్చునని అన్నారు. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ అసోసియేట్ సర్కిల్ మేనేజరు మేరుగు రాజేష్ మాట్లాడుతూ బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను అందజేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ప్రధానోపాధ్యాయు పొట్టి బాబ్జి, విశ్రాంతి ఆధ్యాపకులు



నడింపల్లి వెంకట సుబ్బరాజు,విద్యార్థిని తండ్రి దేవ బర్కిన రాజేష్,రిటైర్డ్ ఎంఈఓ దండు సీతారామరాజు, హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు సొసైటీ చెరువుల పునరుద్ధరణ

## - ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్

**కైకలూరు,మేజర్ న్యూస్:** కొల్లేరు సొసైటీ చేపల చెరువుల రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో కొల్లేరు ఆపరేషన్‌లో కొట్టేసిన సొసైటీ చెరువులు ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన వచ్చిన తరువాత పునరుద్ధరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. గతంలో నేను మంత్రిగా ఉన్న హయాంలో చేపల చెరువులు తవ్వడానికి ఎటువంటి పర్మిషన్ ఉండేది కాదు ఎవ్వరికి రూపాయి లంచం ఇచ్చేవాళ్ళు కాదని తెలిపారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి చెరువులు తవ్వుకోవాలంటే ఇక్కడ ఎమ్మెల్యేకి డబ్బులు కట్టాలని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. నష్టాల బాటలో నడుస్తున్న చేప లు, రొయ్యలు పరిశ్రమలను లాభాల బాటలోకి



తీసుకువస్తానని అలాగే కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భలే యేసు రాజు,మేరీ నవరత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గంలో 2431 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

దెందులూరు,మేజర్ న్యూస్: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2,431మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోలింగ్ సిబ్బంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి తెలిపారు. గురువారం వట్లూరు సర్. సిఆర్.ఆర్. మహిళా కళాశాల పిజి బ్లాక్ నందు నిర్వహిస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్ నందు మే, 9వ తేదీన 75 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోగా మొత్తం నియోజకవర్గంలో 2431మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకు



న్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలింగ్ తేదీకి 48 గంటల ముందు సైలెంట్ ప్రచారాన్ని ఆపివేయాలి. ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నందున పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారాలను 11వ తేదీ అనగా శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి నిలిపి వేయాలన్నారు. అదేవిధంగా పోలింగ్ తేదీకి 48 గంటల ముందు మద్యం దుకాణాలను అనగా 11వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల నుండి మూసివేయాలని జేసి లావణ్య వేణి ఆదేశించారు.

# పత్రికా ప్రకటనలకు అనుమతులు తప్పనిసరి

**భీమవరం,మేజర్ న్యూస్:** ఈ నెల 12, 13 తేదీలలో పోలింగ్ రోజు,ముందు రోజు పత్రికలలో ప్రచురించే ప్రకటనలకు పోటీ చేసే అభ్యర్థులు 2రోజుల ముందుగా ఎం.సి.ఎం.సి.ధృవీకరణ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికల యాజమాన్యాలు ఎం.సి. ధృవీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికలలో రాజకీయ పార్టీల,అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు.

# స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ కేంద్రాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక డాక్టరు బి.వి.రాజు ఫౌండేషన్ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీలో ఆచంట నియోజకవర్గం సంబంధించి గురువారం స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగు కేంద్రాలు, రిసెప్షన్ సెంటరును పరిశీలించి,అధికార్లకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. పోలింగు ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టు ప్రక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి జిల్లా కలెక్టరు అరా తీసారు. బస్సు రూట్లు, వాహన పార్కింగు, పోలింగు సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు,ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగు రూమ్‌లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్,కౌంటంగు హాలులో సిసి కెమేరాల ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగు హాలు,కౌంటింగ్ హాలులో ఆర్వోలువుండు స్థలం,రిజల్ట్ బోర్డు ఏర్పాటు,పోలీస్ కంట్రోల్ రూమ్,తదితర ఏర్పాట్లను యుద్ధప్రాదిపతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పొలింగు ముగిసిన తదుపరి అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి వారికి కేటాయించి స్ట్రాంగు రూమ్‌లకు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను అనుసరించి, ప్రోటోకాల్ ప్రకారం పూర్తి భద్రతతో చేర్చాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆచంట నియోజక వర్గం ఆర్వో వి.స్వామి నాయుడు, తహశీల్దారు ఐ.పి.శెట్టి, ఎలక్షన్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపద్యంలో జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్

## - 11వ తేది సాయంత్రం 6 నుంచి 14వ తేదీ సాయంత్రం 6 వరకు
## - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడంకోసం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 లోని 144 సెక్షన్ కింద అధికారాలను అమలు చేస్తూ ఈనెల 11వ తేదీ శనివారం సాయంత్రం 6.00 గంటల నుంచి 14వ తేదీ మంగళవారం సాయంత్రం 6.00 గంటల వరకు నిషేదం అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. చట్టవిరుద్ధమైన సమావేశాలు, బహిరంగా సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేదమన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా, 5గురు కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయుధాలు,తుపాకిలు, పదునైన వెపన్లు, లాఠీలు, కర్రలు,రాళ్లు వంటివి వెంట తీసుకువెళ్లడం, ప్రదర్శించడం నిషేధమని ఆయన స్పష్టం చేశారు.

# 13,656 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం



**భీమవరం,మేజర్ న్యూస్:** మే 6 నుండి మే 8వ తేదీ వరకు 4 రోజులుగా నియోజకవర్గాల వారీగా ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల నందు పోస్టల్ బ్యాలెట్‌ను 13,177 మంది వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. గురువారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ లో 479 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా నేటి వరకు మొత్తం 13,656 నంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా గురువారం ఆచంటలో 28 మంది, పాలకొల్లులో 30 మంది,నరసాపురంలో 37 మంది, భీమవరంలో 255 మంది, ఉండిలో 34 మంది,తణుకులో 32 మంది,తాడేపల్లిగూడెంలో 63 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడం జరిగిందన్నారు. శుక్ర,శనివారాల్లో సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు నందు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.